మధుమేహ బాధితులకు శుభవార్త
నూర్జహాన్ హెయిరాయిల్స్
*సెంటెడ్ కేశతైలం
*ఆయుర్హెయిరాయిల్ *సెంటెడ్ కోకోనట్ ఆయిల్స్
నూర్జహాన్ సెంట్స్ కంపెనీ పిఠాపురం వారి తయారు

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56. సంచిక 46

ఆరోగ్యం కోరువారికి ఆయుర్వేద సమాజం
పెరిదేపి :: నెల్లూరుజిల్లా.

విజయవాడ, శనివారం 17-5-1969 THE ANDHRA PATRIKA ఉదయం ** 6 పుటలు : 12 పైసలు

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ ప్రయత్నంలో ప్రస్తుతానికి విరామం

కొద్దిరోజుల్లోనే సమాలోచనలు తిరిగి ప్రారంభమయ్యే సూచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్ మే 16:

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన ఆలోచనలో ప్రస్తుతానికి విరామమేర్పడింది. అయితే కొద్దిరోజులలోనే ఈ ఆలోచనలు తిరిగి కొనసాగే సూచనలు ఉన్నాయని అనుకుంటున్నారు.

మంత్రివర్గాన్ని ఏ విధంగా పునర్నిర్మాణం చేయాలి; దశలవారీగా చేయవచ్చా లేక కార్యక్రమం అంతా ఒక్కసారే చేయాలా అన్న సమస్యపై అంగీకారం లేకపోవడంవల్ల విస్తరణ ఆలోచనలో విరామమేర్పడినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రపతి డా. జాకీర్‌హుసేన్ మృతి కారణంగా ప్రకటింపబడిన 13 రోజుల సంతాప కాలం నిన్నటితో ముగిసి సందర్భాన్ని మే 3వ వారంలో జరుగుతుందని అనుకున్న మంత్రివర్గ విస్తరణ గురించి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కాంగ్రెస్ నాయకులతో తిరిగి సమాలోచనలు ప్రారంభించారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి కలుసుకుని సమాలోచనలు చేసినవారిలో రెవిన్యూ మంత్రి శ్రీవి.బి.రాజు, మాజీ రెవిన్యూ మంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి, మాజీ మంత్రి డా. ఎం. ఎస్. లక్ష్మీ నరసయ్య, శ్రీ జలగం వెంగళరావు, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం, సభాపతి శ్రీ టి.వి. సుబ్బారెడ్డి, శాసనమండలి అధ్యక్షులు శ్రీ పీడర్ల రంగారెడ్డి, ప్రాంతీయ సంఘం అధ్యక్షులు శ్రీ చొక్కారావు ఉన్నారు. ఈ సమాలోచనలో మంత్రివర్గాన్ని పర్గాలకు అతీతంగా అందరికీ తృప్తి కలిగించే విధంగా ముఖ్యమంత్రి పునర్నిర్మాణం చేసినట్లయితే ప్రజలలో ఒక విధమైన సంతృప్తి కలిగి ఆంధ్రప్రదేశ్ సమైక్యతా రక్షణకు దోహదం చేయగలదని ఒక ప్రతిపాదన చేయబడినట్లు తెలుస్తున్నది.

ఉన్న మంత్రులను కొందరిని తగ్గించి, క్రొత్తగా కొందరిని చేసుకుని సర్దుబాటు చేసుకోవచ్చునని మరొక ఆలోచన వచ్చింది. ఉన్న మంత్రులను వారినీ కదపకుండా క్రొత్తవారిని కొందరిని చేసుకోవాలని, అది కూడా అంచెలవారీ చేసుకోవచ్చునని మరొక అభిప్రాయం వ్యక్తం అయింది. ఇప్పటి ఆలోచనలను బట్టి ఉన్న మంత్రులను వారినీ కదపదానికి ముఖ్యమంత్రి సిద్ధంగా లేరని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తోంది. నిధులు, ఉద్యోగాలు, మున్సిపాలిటీకి సంబంధించిన వ్యవహారాలు తేలేవరకు మంత్రివర్గ విస్తరణ సమస్యల పరిష్కారానికి దోహదం చేయదని శ్రీ సూకల రామచంద్రారెడ్డి, జె. చొక్కారావు, ముఖ్యమంత్రికి తెలిపినట్లు తెలుస్తున్నది. శ్రీ నీలం సంజీవరెడ్డి వర్గంనుంచి జలగం వెంగళరావు, డా. లక్ష్మీ నరసయ్య, చల్లా రాంభూపాల రెడ్డి ఎం.వి. సుబ్బరాజు, దొడ్డపనేని ఇందిర, ఎర్రం సత్యనారాయణగారలనుమంత్రి వర్గంలోకి తీసుకోవాలని కొందరిని పోయి ఉపమంత్రులుగా చేర్చుకోవచ్చునని అయితే ఒకరిద్దరి విషయంలో పరస్పర సంప్రదింపుల ద్వారా సర్దుబాటు చేసుకోవచ్చునని లోగడ ఢిల్లీలో నాయకుల సమాలోచనలో అనుకున్నట్లు తెలుసున్నారు. ఇందులో జలగం వెంగళరావు, డా. లక్ష్మీ నరసయ్య మాత్రం ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నంతోపాటు సుందరంగా మంత్రివర్గంలోకి తీసుకోగలరని ముఖ్యమంత్రి తమ అభిప్రాయాన్ని వెల్లడించారని అంటున్నారు. అయితే అందరి విషయం ఒక్కసారే నిర్ణయం చేసుకోవాలని శ్రీ సంజీవరెడ్డి వర్గం పట్టుబట్టినట్లు తెలుస్తోంది. అసలు ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ వద్దని కొందరు మంత్రులు కూడా ముఖ్యమంత్రికి విన్నవించారట. ప్రస్తుతానికి మంత్రివర్గ విస్తరణ ఆలోచనలకు విరామం ఏర్పడిందని, మళ్లీ కొద్ది రోజులలో ఆలోచనలు కొనసాగవచ్చునని భావిస్తున్నారు. శ్రీ జలగం వెంగళరావు ఇవాళ ఉదయం ఖమ్మం వెళ్లిపోయారు. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి భీమవరంలో భారత ఉపప్రధాని శ్రీ మొరార్జీ పాల్గొంటున్న ప్రకృతి ఆశ్రమం ఉత్సవాలలో పాల్గొనడానికి ఎల్లుండి ఉదయం విమానంలో విజయవాడ వెడుతున్నారు. అక్కడ నుంచి భీమవరం వెళ్లి 19వ తేదీకి తిరిగి ఇక్కడికి వస్తారు.

భారీ వర్షం వల్ల రైలు కట్ట వరదపాలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, మే 16: దక్షిణమధ్య రైల్వే, హోస్పేట—గుంతకల్లు సెక్షన్‌లో తిరిగమూరు—పాపినాయకనహళ్లి స్టేషన్‌ల మధ్య గతరాత్రి భారీవర్షాల మూలంగా రైలు కట్ట కొట్టుకొనిపోయింది.

దానివలన గుంతకల్లు—హుబ్లీ పాసెంజరు బండిలో ప్రయాణికులను హోస్పేట—పాపినాయకన హళ్లిల మధ్య బస్సుద్వారా చెర్చవలసి వచ్చింది.

బాటను నేడు ఉదయం 9 గంటలకు పునరుద్ధరించటం జరిగింది.

సికింద్రాబాద్—బ్రోణాచలం సెక్షనులో ఉమర్తి స్టేషన్‌వద్ద సిగ్నల్‌తీగలు తెంపివేయబడటంతో బెంగుళూరుసిటీ—సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను కొంతసేపు నిలిపివేయవలసి వచ్చింది

మనమర్తి—కురుమర్తి స్టేషన్ మధ్య [illegible] వారేదుపల్లి వద్దతెలాసిలు నాయబడిన బోర్డును ఎవరో దుండగులు కొలగించి రైలుబాటకు అడ్డంగా పెట్టారు. అయితే దాని సకాలంలో సాయంట్స్‌మన్ గమనించి,బాటనుంచిదానిలాగివేయటంజరిగింది.

రాష్ట్రంలో అనేక పట్టణాలలో టెలిఫోన్ సౌకర్యాల విస్తరణ

విజయవాడ, విశాఖ, గుంటూరులలో మరికొన్ని లైన్లు: కాకినాడకు 2వ ఎక్స్ఛేంజి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, మే 16:

విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు పట్టణాలలో త్వరలో కొత్త టెలిఫోను లైనులు ఏర్పడి నున్నవి.

విజయవాడలో కొత్తగా 2 వేల లైన్లు ఏర్పాటు చేయబడినవి. జరుగుతుంది. దానితో మొత్తం లైన్లు 6900 అవుతాయి.

విశాఖపట్నానికి 9 వందల లైనులు, గుంటూరుకు వేయి లైన్లు ఏర్పడతాయి.

కాకినాడకు రెండవ ఆటోమేటిక్ క్రాస్‌బార్ పద్ధతి ఎక్స్ఛేంజి మంజూరు చేయటం జరిగింది గుంటూరులో 2 వేల లైన్‌లతో ప్రథమ ఎక్స్ఛేంజి ఏర్పాటు చేయటం జరుగుతున్నది ఇది ఒక ఏడాది కాగలదు.

అట్లాగే టెలిఫోను చేయటాన్ని కనిపిటి, అరికట్టటంలో యీ క్రాస్‌బార్ పద్ధతి ఎక్స్ఛేంజి ఉపకరిస్తుంది. ఈ రకం ఎక్స్ఛేంజిలు దేశంలో ముఖ్య నగరాలలో పని చేస్తున్నవి

ఈ విషయాలను నేడిక్కడ ఆంధ్రపత్రికల పోస్టుమాస్టరు—జనరల్, శ్రీ డి. వి. రామచంద్రారావు విలేకరుల గోష్ఠిలో వెల్లడించారు విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టుటకు విజయవాడ, విశాఖ, గుంటూరులలో హంగర భవనాలు నిర్మింపబడుతున్నవి.

అనకాపల్లి, ఎలక్ట్రల్, సంత్యాల, చీరాల, ప్రొద్దుటూరు, గూడూరు, గుంటకల్లు, కావలి పంథంపేట్టు, ఖమ్మం, కరీంనగర్, ఒంగోలు జగ్గయ్యపేట్ ఎక్స్ఛేంజిలను ఆటోమేటిక్ ఎక్స్ఛేంజీలుగా మార్పు చేయటానికి మంజూరు అయినది.

పిఠాపురంలు, ఏలూరు, రాజమండ్రి, విజయనగరం, పాలకొల్లు, నల్లగొండ, నిజామాబాద్, నెల్లూరు, [illegible], తుని, బాపట్ల, మండపేట లలో మాన్యువల్ ఎక్స్ఛేంజీలను త్వరలో విస్తరణ చేయడం జరుగుతుంది.

వచ్చే రెండు సంవత్సరాలలోపు విజయవాడ—గుంటూరుల మధ్య, చందాదారుల ట్రంక్ డయలింగ్ కూపాందించుటకు నిర్ణయించబడిందని పోస్టుమాస్టర్—జనరల్ తెలియజేశారు.

హైదరాబాదు సిటీ టెలిగ్రాఫ్ ఆఫీసు నుంచి కడప, వరంగల్లు, కరీంనగర్, విజయవాడ, భీమవరం, హైదరాబాద్, గుంటూరు, అనంతపురం, బెంగుళూరులకు టెలిప్రింటర్ సర్క్యూట్లు ఏర్పాటు చేయబడతాయని శ్రీ రామచందారావు అన్నారు.

ఇప్పుడు 251 టెలిప్రింటర్ సర్క్యూట్లు వున్నాయి.

సబ్—ఇన్‌స్పెక్టర్ ఆధిపత్యంలో ఉండే పోలీసు స్టేషన్‌లు గల 200 చోట్ల టెలిగ్రాఫు ఆఫీసులు ఏర్పాటు చేయటానికి మంజూరు అయింది.

గ్రామ ప్రాంతాలలో కంబైన్డ్ పోస్టుఆఫీసులను సెంట్రల్‌గానే క్రొత్తగా మార్పు చేసిన విధానం అనుసరించి యీ ఏర్పాటు జరుగుతున్నది.

పారిశ్రామిక కేంద్రం అయిన విశాఖపట్నంలో త్వరలో రాత్రివేళలపనిచేసే పోస్టుఆఫీసులు ఏర్పాటు చేయటం జరుగుతుంది అని ఆయన చెప్పారు. నిరంతరాయంగా, ఉదయం 8—30 నుంచి రాత్రి 8—30 వరకురెండు షిఫ్టులు ఏర్పాటు చేసేందుకు యీ విధంగా సంకల్పించబడిందని ఆయన అన్నారు.

ఉరవుపు విమాన సర్వీసులో కనెక్టు చేయటకు వీలుగా, జూన్ 1వ తేదీ నుంచి నగరాలైన హైదరాబాద్ జి. పి. ఓ. జూబిలీ హిల్సు హెడ్ ఆఫీసు, సికింద్రాబాద్ హెడ్ ఆఫీసు, కైరతాబాద్, బేగం బజార్ మూసీరా

(మిగతా 5వ పేజీలో)

పార్లమెంటుసభ్యులదినభత్యం 16వ తేదీ నుంచి హెచ్చింపు

రు.31 నుంచీ రు. 51 కి మరికొన్ని అదనపు సౌకర్యాలనుకల్గజేయాలనిప్రభుత్వనిర్ణయం

న్యూఢిల్లీ, మే 16:

పార్లమెంటు సభ్యుల దినసరి భత్యాన్ని రు 31 నుంచి రు. 51 కు నేటినుంచి పెంచడానికి ప్రభుత్వం నిర్ణయించింది

పార్లమెంటు సభ్యులచేతవాలు, అలవెన్సులు ఇతర సౌకర్యాలకు సంబంధించిన తాత్కాలిక సంయుక్త సంఘం చేసిన కొన్ని సిఫార్సులపై ప్రభుత్వ అభిప్రాయాలను సూచిస్తూ పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ రఘురామయ్య నేడు లోకసభకు ఒక ప్రకటనను సమర్పించారు.

ప్రతి సభ్యునికీ తమ శాశ్వత నివాసం వద్దగాని, నియోజకవర్గంలో ఆయన ఎన్నుకున్న ప్రదేశంలోగాని ఉచితంగా ఒక టెలిఫోన్‌ను ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించినట్లు శ్రీ రఘురామయ్య చెప్పారు. ప్రస్తుతం పార్లమెంటు సభ్యులకు గృహ, టెలిఫోన్ సౌకర్యాల విషయంలో ప్రకారం వారివారి నివాసాలకు యిచ్చిన టెలిఫోన్‌కు అదనంగా పై టెలిఫోన్‌ను యిస్తారు. పరిమితం ఉచితంగా చేసే లోకల్ కాల్స్ గరిష్ఠ సంఖ్యను 5400గా నిర్ణయించారు.

నిబంధనల ప్రకారం ఢిల్లీలోగాని, న్యూఢిల్లీలో గాని ఏర్పాటు చేసిన టెలిఫోన్ ద్వారా సంవత్సరానికి యిప్పుడు ఉచితంగా 3600 కాల్స్ చేయవచ్చు. ఈ సంఖ్యను 5400కు పెంచాలని కూడా నిశ్చయించారు.

ఈ విధంగా నిబంధనలను సవరించవలసిందని సంయుక్త సంఘాన్ని కోరగలమన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం, లేదా కేంద్రం నిర్వహించే, లేదా యీ ప్రభుత్వం సహాయం చేసే ఏ ఆసుపత్రిలో నయినా పార్లమెంటు సభ్యుడు చికిత్స టీంలదవచ్చు. ఈ చికిత్సకయ్యే బిల్లులను ప్రస్తుత నిబంధనల ప్రకారం సభ్యులకు తిరిగి చెల్లించడం జరుగుతుంది. చికిత్స టీం నట్లు సభ్యులు రాష్ట్ర ఆరోగ్య శాఖ డైరెక్టర్ జనరల్ నుంచి గాని, నియమించ బడిన ఇతర అధికారుల నుంచి గాని సర్టిఫికేట్‌ను పొందాలి.

చట్టరీత్యా ఇప్పుడు ఉన్న విమాన ప్రయాణ

(మిగతా 3వ పేజీలో)

రు. 1353.48 కోట్ల ఎగుమతులు

పరిశ్రమల సంఘం అంచనాలకు మించి 1968-69లో కొత్త రికార్డు స్థాపన

న్యూఢిల్లీ, మే 16 : 1968—69 సంవత్సరంలో భారతదేశం రు. 1353.48 కోట్లు విలువచేసే సరుకులు— అంటే కుదుపు సంవత్సరంలో ఎగుమతి చేసిన సరుకుల విలువ కంటే 13 శాతం ఎక్కువ— ఎగుమతి చేసి కొత్తరికార్డును స్థాపించింది. దీనివల్ల విదేశీ వాణిజ్యంలో మన్నున్న అంతరం రు. 355 కోట్లమేరకు తగ్గింది.

1968—69 సంవత్సరంలో ఎగుమతులు రు. 1353.48 లు మేరకు, దిగుమతులు రు. 1785.84 కోట్లమేరకు జరిగాయి. అంతకుముందు సంవత్సరంలో రు.1198.69 కోట్లు విలువగల సరుకులు ఎగుమతి కాగా, రు. 1986.38 కోట్లు విలువచేసే సరుకులు దిగుమతి అయ్యాయి.

1967—68 సంవత్సరం విదేశీ వాణిజ్యంలో భారతదేశానికి రు. 787.69 కోట్లు లోటుగా, 1969 మార్చిమాసంతో అంతమైన సంవత్సరంలో లోటు రు.432.36 కోట్లకు తగ్గిపోయింది.

ఎగుమతులు రు. 155 కోట్లమేరకు పెరగడం, దిగుమతులు రు. 200 కోట్ల మేరకు తగ్గడం విదేశీవాణిజ్యంలో లోటుతగ్గడానికి కారణమయ్యాయి.

1968 అక్టోబరు తరువాత ఎగుమతులు వృద్ధిచెంది, 1969 మార్చి మాసానికి రు. 116.90 కోట్లు గరిష్ఠస్థాయిని చేరుకున్నవి

ఏప్రిల్ 2వ తేదీన విడుదల చేయబడిన లెక్కలు తెల్పుతున్నాయి.అదేలోపు దిగుమతులు రు.133.88 కోట్లమేరకు జరిగాయి.

ఇంతకుముందు 1964—65 సంవత్సరంలో రు. 1285 కోట్లు (రూపాయి మార

(మిగతా 2వ పేజీలో)

శుక్రగ్రహం పైదిగిన వీనస్ 5 రోదసినౌక

రష్యా ప్రయోగం సఫలం: భూమిపైకి సంకేతాలు వస్తున్నట్లు ప్రకటన

సోవియెట్ యూనియన్ ప్రయోగించిన యంత్ర చోదకమైన వీనస్—5 శుక్రగ్రహం నేడు శుక్రగ్రహంపై దిగినట్లు ఇక్కడి ఖగోళ పరిశోధనా కేంద్రం ప్రకటించింది.

వీనస్—5 రోదసినౌక నేడు శుక్రవారం వాతావరణంలోకి ప్రవేశించి వివిధ పరికరాలతో కూడిన నౌకకు దిగబడిపోయింది. ఆ నౌక ఒక గాలి గుమ్మటం సహాయంతో గ్రహమండలంపై దిగవారంభించింది.

భారతీయ కాలమానం ప్రకారం ఉదయం 11—30 గంటలకు ప్రధాన నౌక శుక్రగ్రహ వాతావరణంలోకి ప్రవేశించినదని ఆ తర్వాత 20నిముషాల పాటు సంకేతాలు అగిపోయాయని పరిశోధనా కేంద్రం ప్రతినిధి తెలిపారు.

11—50 గంటలకు గ్రహంపైకి దిగుతున్న నౌకనుంచి సంకేతాలు రావడం ప్రారంభమయ్యాయని నౌక దిగుతున్నంత సేపు ఈ సంకేతాలు కొనసాగాయని ఆయన అన్నారు.

కేంద్రం డైరెక్టర్ సర్‌లెర్నార్డ్‌లోవెల్ మాట్లాడుతూ నౌకనుంచి ఎంతకాలం సంకేతాలు వస్తాయో, అది గ్రహాన్ని చేరుతుందో లేదో గమనించడం చాలా ఆసక్తితో కూడిన విషయమన్నారు.

మరో రోదసినౌక వీనస్—6 కూడా రేపు అదేప్రయోగానికి గ్రహాన్ని చేరుకోవచ్చునని అది విజయవంతంగా గ్రహాన్ని చేరుకోగల్గితే, శుక్రగ్రహం రహస్యాలను గురించి రెండు రోదసినౌకలు ఒకేసారి సాంకేతిక సమాచారాలను భూమిపైకి పంపించడం ఇదే మొదటిసారి అవుతుంది.

సోవియట్‌యూనియన్ మొదటగా 1964 అక్టోబరు 18న శుక్రగ్రహంపై వీనస్—4 రోదసినౌకను దించింది. అంతకు ముందు పంపిన నౌకలు గ్రహాన్ని చేరుకోవడంలో విఫలం కావడమో, లేక పనికాని పని చేయక పోవడమో జరిగింది.

అమెరికా ఆకాశంపైకి ప్రయోగించిన మారినర్—5 1967లో శుక్రగ్రహంచేరుగా పోయింది. ఇంతకుముందు రష్యా ప్రయోగించిన గ్రహాంతర రోదసినౌకలుగా శుక్రగ్రహంపై అమితమైన చీకటివున్నదని,అక్కడ పూర్తిగా బొగ్గుపులుసువాయువు వున్నదని 536ఫారన్‌హీట్‌డిగ్రీలు ఉష్ణోగ్రత వున్నదని తేలింది.

ఢిల్లీ ప్రదర్శకులపై పోలీసుల అత్యాచారాలుగూర్చి ఆరోపణ

వివరాలు తెలుసుకోగలమని రాజ్యసభలో దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ హామీ

న్యూఢిల్లీ, మే 16: పార్లమెంటు భవనం ముందు నిరుద్యోగులు చిన్న జరిపిన ప్రదర్శనను నెంగొట్టడానికి పోలీసులు మితిమించి బలప్రయోగం జరిపారో లేదో తాము తెలుసుకుంటామని దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో హామీ యిచ్చారు.

ప్రదర్శకులపట్ల అమానుషమైన వైఖరిని పోలీసులు అవలంబించారని శ్రీ భూపేష్ గుప్తా తోసహా అనేకమంది ప్రతిపక్ష సభ్యులు చేసిన విమర్శపై ఆ హామీయివ్వడం జరిగింది.

పోలీసులు మితిమీరిన బలప్రదర్శన జరపడానికి శ్రీ చవాన్ పేర్కొన్నారు. ఢిల్లీ పరిపాలన వ్యవస్థ నుంచి తమకు అందిన సమాచా

(మిగతా 2వ పేజీలో)

విజయవాడలో భారీవర్షం

జిల్లాలో దాళవా పంటకు దెబ్బ

విజయవాడ,మే16: ఈఉదయంయిక్కడ 2 గంటలపాటు 3వుక్కులుపైగాభారీవర్షం పడింది. సాయంత్రం వరకూ చిరు జల్లులు పడుతూనే వున్నాయి. ఆకాశం ఇంకా మేఘావృతమై వుంది.

నేటి కాలం మూడు వంతులు గడిచిపోయినా ఈ సంవత్సరం ఇంతవరకూ వేసవి ఉన్నట్లే లేదు. ఫిబ్రవరి రెండవ వక్కంలోకానినుండత్సు, మార్చి ఏప్రిల్‌అంతా చల్లటిపొడిగుండేది. వప్పుడు నిప్పులుచెరిగే ఎండ పడ అనుభవించే మే నెలలో కూడా వాతావరణం చల్లగా ఉండటం, రోహిణి ఇంకో వారంలోజులు మాత్రమే ఉండగా వానలు ప్రారంభమవడం, విజయవాడ ప్రజలకు విచిత్రంగా వుంది. వాతావరణం ఇట్లా వుండటాన్నిబట్టి, ఈ ఏడు రోహిణిలో వృశ్చికప్రవేశించిందా, వర్షఋతువు 15 రోజులు ముందుగానే ప్రారంభమైనదా అని అనుకుంటున్నారు. కృష్ణా, గోదావరి జిల్లాలలో కోతకు సిద్ధమైన దాళవాపంట దెబ్బ తింటుందని భయపడుతున్నారు.

కోస్తా జిల్లాల్లో తుఫాను

గంటకు 100 కిలోమీటర్ల వేగంతో గాలులు

మద్రాసు, మే 16: బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడి తుఫాను సంభవించిన ఫలితంగా ఆంధ్ర కోస్తా ప్రాంతంలో రానున్న 24 గంటలలోను భారీవర్షాలు పడవచ్చు. గంటకు 100 కిలోమీటర్ల వేగంతో తుఫాను గాలులు రావచ్చునని ఇక్కడి వాతావరణ పరిశీలనా కేంద్రం ప్రకటించింది.

బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన పెనుతుఫాను నేటిరాత్రి కాకినాడవద్ద కోస్తాదాన్ని బలహీనం కావచ్చునని ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

ఈవేళ కోస్తా ఆంధ్రలో చలాపోట్ల భారీవర్షాలు పడినవి.

గుంటూరు, కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరులు, విశాఖపట్నం జిల్లాలలో రానున్న 24 గంటలలోను గంటకు 100 కిలోమీటర్ల వేగంతో తుఫానుగాలులు వీచవచ్చు.

కాశ్మీర్‌పై పాక్‌కు ఇరాన్ మద్దతు

ఇరాన్ ప్రధాని పర్యటనాంతంలో ప్రకటన: భారత్ వెఖిరిపై పాక్ అధ్యక్షుని విమర్శ

రావల్పిండి, మే 16:

భారతదేశం కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకొనడానికి తిరస్కరించిందని భారత పాకిస్తాన్ దేశాల సంబంధాలు "ప్రతిష్టంభన" పాలయ్యాయని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ యాహ్యాఖాన్ నేడు అన్నారు.

శ్రీ యాహ్యాఖాన్, ఇరాన్ ప్రధానమంత్రి శ్రీ అమీర్ ఎ.హెచ్.హైదాల మధ్య జరిగిన చర్చల అనంతరం వెలువడిన ప్రకటనలో ఈ విషయం ప్రస్తావించబడింది. పాకిస్తాన్‌లో మూడురోజులపాటు అధికార హోదాలో పర్యటించిన అనంతరం శ్రీ హెచ్.హైదాల నేడు టెహరాన్‌కు తిరిగి వెళ్లారు.

కాశ్మీర్ విషయంలో శ్రీ హెచ్.హైదాపాకిస్తాన్‌కు తమ మద్దతు లభించేట్లున్నట్లు పునరుద్ఘాటించినందుకు పాకిస్తానీ అధ్యక్షుడు హర్షం ప్రకటించారని ప్రకటన పేర్కొన్నది.

భారత—పాకిస్తాన్ దేశాల మధ్య కల వివాదాలను "వ్యాయసమ్మతంగాను, శాంతియుతంగాను పరిష్కరించుకొనడానికి" పాకిస్తాన్ చేస్తున్న ప్రయత్నాలు విజయవంతం ఉభయదేశాల మధ్య సత్సంబంధాలు వెంకొన గలవన్న ఆశాభావాన్ని ఇరాన్ ప్రధాన మంత్రి వ్యక్తం చేశారు.

—:o:—

శ్రీ ఎం. తిరుమలరావు

లోక్‌సభ వాయిదా

న్యూఢిల్లీ, మే 16: 1969 మే మొదటి తేదీ నుంచి 1970 ఏప్రిల్ 30 వరకు అంచనాలసంఘంఅధ్యక్షులుగా శ్రీయం తిరుమలరావును లోక్‌సభ సభాపతి నియమించారు

లోక్‌సభ వాయిదా

న్యూఢిల్లీ, మే 16 : లోక్‌సభ నేడు నిరవధికంగా వాయిదా పడింది

"అన్నదమ్ముల సిగపట్లు - నలుగురిలో నగుబాట్లు"

సు మిలి ఇంజను ఆమ్మకం

వెల్లూరు మూ., అమ్మనూరు గ్రామములో 1 P 48 — 51 Crossely రోసలు పై మిల్ల ఇంజను మంచి కండిషనులో అమ్మకమునకు సిద్ధముగా వున్నది. వలయు వారు లా క్రింది అడ్రసులో వివరములు తెలుసుకొనవలెను. అడ్రసు: వాయుగుండ్ల పుల్లమ్మ, అమ్మనూరు, వెల్లూరు జిల్లా.

చిత్తూరు ఖద్దరు & స్వదేశీ కో-ఆపరేటివ్ స్టోర్సు,
యు. నెం 350, చిత్తూరు.

పెండరు నోటీసు

చిత్తూరు ఖద్దరు & స్వదేశీ కో-ఆపరేటివ్ స్టోర్సు యొక్క మెయిన్ బిల్డింగునకు మరమ్మత్తులు మరియు అభివృద్ధిపరచు నిమిత్తమై అనుభవజ్ఞులైన కాంట్రాక్టర్ల నుండి సీల్డు పెండర్లు కోరడమైనది. సీల్డు పెండర్లు 31-5-69 వ తేది 4 గంటలోగా చిత్తూరు ఖద్దరు & స్వదేశీ కో-ఆపరేటివ్ స్టోర్సు, చిత్తూరు ప్రెసిడెంటుగారికి చేరునట్లు పంపవలసినదిగా కోరడమైనది. అదే రోజు సా॥ 4.30 గంటలకు పెండర్లు మన్నట్లుగా పెండర్లు తెరువబడును. పెండరు డాక్యుమెంట్లు స్టోర్సు ఆఫీసు నుండి రూ. 20/- చెల్లించి స్టోర్సు పని చేయు వేళలో పొందవచ్చును. ఇతర వివరములను స్టోర్సు ఆఫీసు నుండి తెలిసికొనవచ్చును.

కె. కృష్ణ పిళ్ళై, ప్రెసిడెంటు.

విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్
పెండరు నోటీసు

పోర్టు ప్రాంతములోని బ్రాడ్ గేజ్ క్రేనులకు 40 mm నుండి 50 mm వరకు గల రాతి (గ్రెనైట్ కంకరవేయు పని కి అనుభవం గల కంట్రాక్టర్ల నుండి నిర్ణీత ఫారములో సీలువేసిన పెండర్లు చీఫ్ ఇంజినీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి 8-6-1969 తేదీ మ॥ 3 గంటల లోగా అందుకొనబడును. వచ్చిన పెండర్లు అదే రోజు మ॥ 3-05 గంటలకు పెండరు వారుగా వారినే, పాల్గొనిన పెండరర్ల సమక్షములో తెరువబడును. పెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు సెక్రెటరీ కాంట్రాక్టు ఆఫీసు పనిచేయు సమయంలో పెండర్లు పనను పెండరు పెట్టు ఒకటికి రూ. 15 (పదిహేను రూపాయలు మాత్రం) చొప్పున సైన్సియల్ అడ్వైజర్ & చీఫ్ కెమిస్ట్ ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి చెల్లించి పొందిన రశీదును దరఖాస్తుతోపాటు జతపరచి పంపి, చీఫ్ ఇంజినీరు, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారినుండి పొందవచ్చును.

పెండరుదారు గడచిన మూడు యేండ్లలోనూ ఇటువంటివనులు రు. 1,73,000/- విలువకు తక్కువగాకుండా చేసినట్లు తగిన రుజువును దరఖాస్తుతోపాటు జతపర్చి పంపవలయును. అట్లు జతపర్చి పంపనియెడల పెండరు ఫారములు జారీచేయబడవు.

పెండరుఫారములు వగైరాలు పోస్టుద్వారా పొందగోరు పెండరర్లు వాటిని పెట్టు 1 కి రు. 15 (పదిహేను రూపాయలు మాత్రం) లతో పోస్టేజి మరియు ప్యాకింగ్ ఛార్జీలతో మరో తేరి పొందవచ్చును.

ఎస్టిమేటు మొత్తం రు. 1,72,716/-

ఎస్. సుబ్బారావు,
చీఫ్ ఇంజినీర్.

అంధ్రప్రదేశ్ స్టేట్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్,
హైదరాబాద్.

నోటీసు

ప్రస్తుతము వ్యవసాయదారుల వద్దనున్న ట్రాక్టర్లన్ అన్నై, విడి భాగములు, స్పేర్లు మరియు యితర అవసరములను, ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్‌వారు దిగుమతి చేయదలచియున్నారు.

ఈ పథకమును వినియోగించదలచు గల వ్యవసాయదారులు వద్దనున్న ట్రాక్టర్లన్ అన్నై, విడి భాగములు, స్పేర్లు మరియు యితర అవసరములను, ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్‌వారు దిగుమతి చేయదలచియున్నారు.

ఈ పథకమును వినియోగించదలచు గల వ్యవసాయదారులు, యీ క్రింది వివరములను మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్, 4-1-441, 2 వ అంతస్తు, ట్రూప్ బజారు, హైదరాబాద్, వారికి తెలియజేయ గోరడమైనది.

1. ట్రాక్టరు యజమాని పేరు, అడ్రసు:
2. తయారు, మోడల్, హెచ్.పి., తయారైన సంవత్సరము, ట్రాక్టరు వరుస నెంబరు
3 కావలసిన విడిభాగములు, స్పేర్లు (వరి మాణము తెలియజేయవలెను) వగైరా.
4 తమ అవసరములను కార్పొరేషన్‌వద్ద రిజిస్టరు చేసికొనునప్పుడు, వాని యెస్టిమేటు విలువలో 20% ధరావత్తుగా ట్రాక్టరు యజమాని డిపాజిట్ చేయుటకు అంగీకరించునా?

మేనేజింగ్ డైరెక్టర్.

విద్యా విషయము

ప్రభుత్వ ITC మరియు లండన్ డిప్లొమా పరీక్షలకుపోజరగనట్లుగాబోధింపబడు "రేడియో (లాన్‌సిస్టర్స్ అండ్ టెలివిజన్ కోర్సు". మా పూర్వ విద్యార్థులు ప్రభుత్వ, మరియు గొప్ప ప్రైవేట్ సంస్థలందు మంచి ఉద్యోగములు పొందివున్నారు. ప్రాస్పెక్టస్ 5 50పై. National Radio Television Institute. (Government Recognised), Venkatesa Agraharam, Mylapore, Madras 4.

కావలెను

టి. జి. ఎల్. వి. హైస్కూలు, ఆదోని పై హైస్కూలులో హెడ్మాష్టరు ఉద్యోగమునకు దరఖాస్తులు కోరడమైనది. అర్హతలు, M.A.BEd. లేక B.A. B.Ed. తెలుగు [తెలుగు] ఆప్షనల్ చెప్పు పక్షము అయి, కనీసము 5 సం. హైస్కూలు హెడ్మాష్టరు అనుభవము కలిగియుండవలెను. వేతనము, అలవెన్సులు ప్రస్తుత రూల్సు ప్రకారమిచ్చబడును. దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేదీ: 26-5-69 దరఖాస్తు ఫారములు కరస్పాండెంటు D.E.O. గార్కి పంపుకొనవలెను.

అంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రొసిడింగ్సు నెం. 25694
డి 3-60 తేది 6-5-69

మేధ్రాది గడ్డమీదను దాని కలకత్తా సైదుమున్న స్థిరలేని మీదనూ వంతెనలు నిర్మించుటకు స్థంభముల మీది పై భాగము కట్టుటకు [సూపర్ స్ట్రక్చరు పని] తేది 22-4-69 న పిలువబడినటెండరు రద్దు చేయబడినది. మూడవ తరగతి వరకు రిజిష్టరు అయిన కంట్రాక్టర్లు మొదటి పనికి టెండరులు పెట్టవచ్చును. ఇదివరలో ఇవ్వబడిన చిట్ టెండరు నోటీసు పందు, ఈ పై మార్పు మాత్రమే చేయబడినది.

[సం.] సయ్యద్ బాబ్జా మొహియుద్దీన్, సూపరింటెండింగు ఇంజినీరు, పి. డబ్ల్యు. డి. రోడ్స్ మరియు భవనము శాఖ, కాకినాడ సర్కిలు, కాకినాడ.

అంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు
టెండరు నోటీసు

నెం. A IV(1)2324/69 తే. 2-5-69

అంధ్రా యూనివర్సిటీ, వార్ కాంపస్‌లో ఇంజినీరింగ్ కాలేజి హాస్టల్సు ముందు పైపున గల ప్రస్తుతంవున్న వాటర్ బవుండ్ మెకడమ్ రోడ్డునకు టిటుమినస్ రోడ్డు వర్షేయు పనికి సీలువేసిన టెండరు సు రిజిస్ట్రారు, అంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు వారు 3-6-69 తేది సా 4 గంటలవరకు స్వీకరించెదరు. షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లను వాటి ఖరీదు క్రింద రు 2-00 లను చెల్లించి దరఖాస్తు మీద రిజిస్ట్రారువారినుంచి పొందవచ్చును.

జె. ఎస్. శాస్త్రి,
అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ పైనాన్స్,
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

అంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు
టెండరు నోటీసు

నెం. A IV(1)/1114/69 తే.7-5.69

అంధ్రాయూనివర్సిటీ, వార్ కాంపస్ నందు ఎన్. సి. సి. బ్లాక్సు వద్ద మూడు గేదెలను నిర్మించుట, ఆర్మోరు రోడ్డును ఏర్పర్చు పనులకు సీలువేసిన టెండర్లు రిజిస్ట్రారు, అంధ్రా యూనివర్సిటీ, వాల్తేరువారు 10-6-69 తేది సా. 4 గంటల వరకు స్వీకరించెదరు. షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లను రు 6-00 ఖరీదు చెల్లించి దరఖాస్తుమీద రిజిస్ట్రారు వారినుంచి పొందవచ్చును.

జె. ఎస్. శాస్త్రి,
అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఫైనాన్స్,
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

అంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు
టెండరు నోటీసు

నెం. A IV(1)/9683/68 తే.2 5-69

అంధ్రా యూనివర్సిటీ ఆవరణలో గల లైబ్రరీ భవనము ముందు భాగములో ఎక్స్‌టెంషన్ నిర్మాణము పనికి సీలువేసిన టెండర్లను రిజిస్ట్రారు, అంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు వారు 2-6-1969 సా. 4 గంటలవరకు స్వీకరించెదరు. షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లను వాటి ఖరీదు క్రింద రు 10-00 లను చెల్లించి దరఖాస్తు మీద పొందవచ్చును.

జె. ఎస్. శాస్త్రి,
అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఫైనాన్స్,
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

ది హైదరాబాద్ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
అమ్మకమునకు

బోడస్, నిజామాబాద్ సమీపము (దక్షిణ మధ్యరైల్వే) యందున్న ఫెర్టిలైజర్ మిక్సింగ్ యూనిట్ విక్రయింపబడును.

దీనితో కూడా (i) 9¾ యకరాలకు పై బడిన భూమి, (ii) దిట్టంగా సుమారు 40,730 అ విస్తీర్ణములో కట్టబడిన ఫ్యాక్టరీ భవనములు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు భవనము, గిడ్డంగులు, స్టోర్సు బిల్డింగులు వగైరా (పై కట్టుగల ప్రదేశము) (iii) మెస్సర్స్ నార్క్ & కంపెనీ, బొంబాయి వారిచే తయారు చేయబడిన, జక్కగా పనిచేయు స్థితిలో వున్న మిక్సింగ్ ప్లాంటు మరియు (iv) ఎలెక్ట్రిక్ పవర్ సప్లయి, పిటి సబ్‌స్టేషన్ ఏర్పాట్లు.

ఆసక్తిగల, ది హైదరాబాద్ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లిమిటెడ్, 100, బషీర్‌బాగ్, హైదరాబాద్—29 వారికి తేది 31-5-1969 నాటికి మించక చేరునట్లు పంపగోరగలవారు ముందుగా అసిస్టెంటు మేనేజరు, హైదరాబాద్ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లిమిటెడ్, బోడస్ వారికి తెలియ జేసిన అస్తి తనిఖీ చేయబడును.

100, బషీర్‌బాగ్, హైదరాబాద్—29.
తేది 12-5-69.

[సం.] వి. నారాయణరావు,
మేనేజింగ్ డైరెక్టర్.

భగవంతునిపై దావా: కాలిఫోర్నియాకోర్టుచే సమన్లు

శాంటాబార్బారా, కాలిఫోర్నియా, మే 16: కోర్టుకు హాజరు రావలసిందిగా ఇక్కడి న్యాయవాదులు భగవంతుడికి సమన్లు జారీ చేశారు. ఒక యిల్లును ధ్వంసం చేయడానికి పిడుగుకు అనుమతి యిచ్చినప్పు ఆరోపణలకు కోర్టులో సమాధానం చెప్పుకోవలసిందిగా కూడా వారు భగవంతుని ఆదేశించారు.

న్యాయశాఖ కార్యదర్శి బెట్టీజాన్ రోజ్ ఇక్కడి కోర్టులో దేవుడి మీద దావా వేసింది. 9 సంవత్సరాల క్రితం అరిజోనాలోని తన గృహాన్ని ధ్వంసం చేయడంలో తనకూ (దేవుడికీ) భాగస్వామ్యం ఉన్నందుకుగాను పరమాత్మ తనకు 100000 డాలరు నష్టపరిహారాన్ని చెల్లించాలని పెన్‌రోడ్ దావాలో కోరింది. దావాలో ఈ క్రిందివాక్యాలు ఉన్నాయి: "ప్రతివాది (దేవుడు) వాతావరణాన్ని చాలా నిర్లక్ష్యంగాను, అలక్ష్యంగాను ఆడుపు చేయడంతోను, నిర్బంధించడంతోను, పిడుగు అనుకు తీసుకుని వారి గృహాన్ని దెబ్బతీసింది".

స్థానిక న్యాయ స్థానం గుమస్తా యూజీన్ విలియమ్స్ ఈ పిర్యాదును జవాలు యిచ్చుకోవలసిందిగా దేవుని ఆదేశిస్తూ సమన్లు పంపాడు. సమన్లు అందచేయవలసిందిగా పెన్‌రోడ్ న్యాయవాది అయిన రస్సెల్ టాప్సేను కూడా ఆదేశించడం జరిగింది.

తాను ప్రతివాది కోసం అతే పనిగా వకీలు కూర్చోలేనని, ప్రతివాది న్యాయ స్థానంలో హాజరు రావడంలో విఫలమైనట్లయితే ఎస్—పార్టీ డిక్రీ కోరుగలనని టాప్స్ చెప్పాడు.

న్యాయవాదులు నిజానికి "భగవంతుని చర్యలకు" సమ్మన్లు జారీచేయడం చెల్లదని నిరాకరిస్తున్న కీలక సమస్యలను సవాలు చేస్తున్నారు.

మిగిలిపోయినపథకాలకు 10 లక్షలు ఖర్చు
తెలంగాణా పరిషత్‌లకు ప్రభుత్వ అనుమతి

హైదరాబాద్, మే 16: తెలంగాణాలోని మొత్తం 9 జిల్లాలోను ప్రారంభించబడి పూర్తికాకుండా మిగిలిపోయిన అభివృద్ధి పథకాలను శీఘ్రంగా పూర్తిచేయుటకు ప్రతి జిల్లాలోను రు. 10 లక్షలు ఖర్చుచేయుటకు జిల్లాపరిషత్తులు అన్నింటికీ రాష్ట్రప్రభుత్వం అధికారం ఇచ్చింది.

ఈ విషయాన్ని గత మంగళవారంనాడు రాష్ట్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు కాగజనగర్‌లో (ఆదిలాబాద్ జిల్లా) రోటరీక్లబ్‌లో హామ్లాడుతూ వెల్లడించారు.

వెనుకబడిన ప్రాంతం శీఘ్రంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వం కోరుతున్నదనీ, యీ ఉద్దేశ్యంతోనే తెలంగాణాలోని ప్రతిజిల్లాకు రు. 1 కోటి అదనపు నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందనీ శ్రీ నరసింగరావు తెలియజేశారు.

ఉద్యోగుల రక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరిస్తూ, జిల్లాపరిషత్తుల అధ్యక్షులకు వారి అవసరాల కోసం స్థానిక ప్రజలనుంచి అభ్యర్థులను రిక్రూట్ చెసుకొనుటకు అధికారాలు ఇవ్వబడినవనీ, అలాగే కొన్ని వాన్—గెజిటెడ్ ఉద్యోగులకు రిక్రూట్‌మెంటు కలెక్టర్‌లకు అప్పగించటం జరిగిందనీ మంత్రి తెలియజేశారు.

ఢిల్లీ పోలీసులపై ఆరోపణ
(1 వ పేజీ తరువాయి)

రాష్ట్రపరించి ప్రదర్శకులను చెదరగొట్టడానికి సాయుధ పోలీసుబలగాన్ని వినియోగించడంగాని, లాఠీఛార్జి జరపడంగాని జరుగలేదన్నారు. నిన్నటి సంఘటనలపై శ్రీ చవాన్ చేసిన ప్రకటనపై చర్చ సందర్భంగా అనేక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.

న్యాయవిచారణ కూడా జరపాలని కూడాడా కోరారు.

తాము లాక్‌అప్‌లను సందర్శించామనీ, ఆగస్టు చేసినవారిని విచారణ జరిపిన కోర్టులను చూచామని చెప్పారు. ఆరెస్టు అయినవారికి మంచి నీళ్ళుకూడా యివ్వలేదన్నారు. పోలీసులు అసభ్యకరమైన భాషను ప్రయోగించారని, శిక్షటు విధించినవారిని మూడవశ్రేణి జైళ్ళలో ఉంచారని అన్నారు.

కైదీలకు మంచిరు, తేలీరు యివ్వలేదన్న ఆరోపణను శ్రీ చవాన్ త్రోసిపుచ్చారు. కొన్ని అసౌకరాలు ఉంటాయన్నారు.

అసభ్యకరమైన భాషను ప్రయోగించిన విషయంలో ఒక అధికారి తప్పు చేయడం జరిగిందని, ఆ విషయం డిప్యూటీ కమిషనర్ పరిశీలిస్తున్నారని శ్రీ చవాన్ చెప్పారు.

గాయపడిన వారికి వైద్యసదుపాయం సమకూర్చడం జరగలేదన్న ఆరోపణ సందర్భంలో జరిగిన విషయాలను తాము తెలుసుకొనగలమన్నారు.

30 రోజులు శిక్ష పొందినవారికి రాజకీయ కైదీలకు యిచ్చే సౌకర్యాలను యిచ్చే విధంగా చూడడం జరుగుతుం దన్నారు. మొత్తం 220 మంది ఆరెస్టు అయినారు. వారిలో 12 మంది మహిళలు, 7గురు బాలురు. మహిళలు, 20 సంవత్సరాలలోపువారు మిగతా అందరూ శిక్ష పొందారు.

నిరుద్యోగ సమస్య దీర్ఘకాలికమైంది. అవగాహనతోను, సానుభూతితోను పరిష్కరించాలన్నారు.

144 వ సెక్షను క్రింద నిషేధం ఉత్తర్వులను ఎత్తివేయాలన్న అభ్యర్థనను ప్రస్తావిస్తూ సంఘటనలవల్ల ఆ ఉత్తర్వులు అవసరమయినాయన్నారు.

శిక్షించిన వారినందరిని వెంటనే విడుదల చేయాలని శ్రీ రాజనారాయణ్ కోరారు.

పోలీసులపైన హైకోర్టు న్యాయమూర్తితో/ దర్యాప్తు జరిపించాలని శ్రీ ముల్కా గోవిందరెడ్డి (పి ఎస్. పి) కోరారు.

తాము కమిలారా చూచామని పేర్కొంటూ, పోలీసుల చర్యకు శ్రీ మోహన్ ధారియా వివారం వ్యక్తపరిచారు.

శిక్షపొందిన 190 మంది ప్రదర్శకుల విషయం లోక్‌సభలో మాట్లాడేటు ప్రస్తావనకు వచ్చింది. వారి 'ఆ' క్యాటు జైలు ఖైదులని కాంగ్రెసు సభ్యులు శ్రీ షియోనారాయణ్, శ్రీ శశిభూషణ్‌లు కోరారు.

అరెస్టు అయినవారిని రాజకీయ ఖైదీలుగా పరిగణించడం జరగలదని, నిరుద్యోగుల ప్రదర్శనపై లోక్‌సభలో చవ ప్రకటనచేస్తూ, దేశీయాంగ సహాయ మంత్రి శ్రీ విద్యాచరణ శుక్లా పేర్కొన్నారు. వారికి అన్ని సౌకర్యాలు శ్రీ మంటీపరెడ్డి వెల్పరించారు.

పంజాబ్ మంత్రి వర్గ విస్తరణ
హరిజన సభ్యునకు స్థానం

చండీఘర్, మే 16: పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ హరిజన దాదు సభ్యుడు డాక్టర్ భగత్‌సింగ్‌కు మంత్రి పదవి ఇచ్చి నేడు తమ మంత్రివర్గాని విస్తరించారు.

డాక్టర్ భగత్‌సింగ్ ఆకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్‌కు సైద్ధాంతికుడు. గవర్నర్ శ్రీ డి. సి. పవాటే ఆయనచేత పదవీ స్వీకార ప్రమాణం చేయించారు.

డాక్టర్ భగత్‌సింగ్ పరీద్ నియోజక వర్గంనుంచి రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు.

—:o:—

'గవర్నర్ల నియామకం పద్ధతిలో మార్పులేదు'
లోక్‌సభలో చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 16: గవర్నర్ల నియామకం విషయంలో రాజ్యాంగంలో ప్రస్తుతం ఉన్న నిబంధనలను మార్పుచేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని నేడు లోకసభలో దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ శ్రీ జ్యోతిర్మయి బాసు (మార్క్సిస్టు) అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఎగుమతుల కొత్త రికార్డు
(1 వ పేజీ తరువాయి)

కు ఎదురు తగ్గించబడిన తరువాత) మరుసటి సంవత్సరాలు ఎగుమతి అయ్యాయి. 1968—69 సంవత్సరంవరకు అదే రికార్డుస్థాయిగా ఉంటూ వచ్చింది.

1968—69 సంవత్సరంలో జరిగిన రు. 1353.48 కోట్ల ఎగుమతులు ఎగుమతి సంఘం ఈ సంవత్సరానికి అంచనా వేసిన రు. 1340 కోట్ల ఎగుమతులకంటే అధికం. 1974 నాటికి రు. 1900 కోట్ల స్థాయిని తరుకోగలిగేందుకు ఎగుమతులు పాలుపరి 7 శాతం పెరగాలని నాలుగవ ప్రణాళికలో లక్ష్యనిర్ణయం జరిగింది.

సమర్థవంతం జరగగలదన్నారు.

నిరుద్యోగ సమస్యపట్ల సభ్యులందరు ఆందోళనను వ్యక్తపరిచారు. నేటితో లోక్ సభ బడ్జెట్ సమావేశాలు వాయిదా పడినాయి.

పార్లమెంటులో అన్నిప్రాంతీయ భాషలలో తర్జుమాలు చేయాలని, అందువల్ల కొందరు నిరుద్యోగులు ఉద్యోగం లభించగలదని తెలుగులో ప్రసంగిస్తూ శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ (కాం) చెప్పారు.

ఏ అంశంపై సంయిా ప్రసంగించే సందర్భంలో ప్రతిపార్టీనుంచి ప్రభుత్వపు అదనపు కార్యదర్శి స్థాయిగల వ్యక్తులు సమాధానం చెప్పాలని శ్రీ కొమ్మారెడ్డి కోరారు.

టిబెట్‌పై భారత సైనిక విమానాలు ఎగిరినవట
చైనా అభూతకల్పన ఖండన

న్యూఢిల్లీ, మే 16: భారత సైనిక విమానాలు చైనా భూభాగంలోని టిబెట్‌పై మార్చి 30 వ తేదీన ఎగిరినవని చైనీయులు చేసిన ఆరోపణ పూర్తిగా నిరాధారమైనదనీ అధికారవర్గాలవారు తెలియచేశారు.

చైనా భూభాగంలోకి వెళ్ళవద్దని భారతీయ వైమానికులకు గట్టి ఆదేశాలు ఇవ్వబడినవని వీరు పేర్కొన్నారు.

నాథులా వద్ద కొన్ని చౌకీలను భారీ చేయవలసింది తమ సైనికులు భారతీయ సైనిక దళాలను శ్రమిస్తూ ఇవ్వలేదని చైనా చేసిన ప్రకటనను ఇక్కడివారు అంతగా పట్టించుకోనడంలేదు. చైనీయులు తాడ్ స్ట్రీర్లలో చేసిన ఆ హెచ్చరికను రికార్డు చేసిన టేపులు భారత ప్రభుత్వం వద్ద ఉన్నాయి.

తమ వైపు ఎగిరి వచ్చిన కొన్ని టిబెటియం పిట్టలను తరిగి అందజేసేందుకే తమ సైనికులు ప్రయత్నించారని చైనా చేసిన ప్రకటన నిజాన్ని పట్టియిత్తే గొడవ అనవసరం. ఎలాంటి కారణ పరిమితి విధించకుండా వారు ఆ పని చేయగలిగే వారని అధికారులు వ్యాఖ్యానించారు.

—:o:—

సారా దుకాణంలో జవాన్లపై దాడి
ఒకని మృతి: ఇద్దరికి గాయాలు

హైదరాబాదు, మే 16: సికింద్రాబాదు లోని మెట్టుగడ్డ ప్రాంతంలో నిన్నరాత్రి ప్రాదుపాయిన తరువాత కొంతమంది వ్యక్తులు కత్తులు, కర్రలతో దాడి జరపడంవల్ల కానిస్టేబుల్ మరణించాడు. మరో ఇద్దరికి తీవ్రంగా గాయాలు అయ్యాయి.

ముగ్గురు జవాన్లు నిన్నరాత్రి ఒక సారా దుకాణానికి వెళ్ళగా, సారా తాగుతున్నవారు మనస్సులో పెట్టుకున్న దుండగులు వారిపై కత్తులతోనూ, కర్రలతోనూ దాడి జరిపారని, వారిపై పెద్దకత్తిపోట్లకు గురియైన జవాన్ అక్కడికక్కడే మరణించాడని అధికార వర్గాలద్వారా తెలిసింది.

గాయపడిన మిగతా ఇద్దరి పరిస్థితి — "ప్రమాదకరంగా" ఉన్నదని అస్పత్రి అధికారులు చెప్పారు.

—:o:—

ఎరువులపై సుంకం సమస్య
పరిశీలనకు ప్రధాని హామీ

న్యూఢిల్లీ, మే 16: పార్లమెంటు తమరి సమావేశం జరిగేలోగా పార్లమెంటువారి సమక్షంలో గల బడ్జెట్‌లో ఎరువులపై విధించిన సుంకాన్ని ఎత్తివేసే సమస్యను ప్రభుత్వం తీవ్రంగా యోచించగలదని కాంగ్రెసు పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న హామీ ఇచ్చారు.

పరిపాలనా నిర్వహణకు సంబంధించిన నిర్ణయంగా ఈ సుంకాన్ని ఎత్తివేయవచ్చునని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు. ఎరువులపై సుంకాన్ని ఎత్తివేయడం వల్ల తక్కువయే రాబడిని భర్తీ చేయడానికి ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తూ పార్టీ ప్రత్యేకసంఘం ప్రధానికి లోగడ సమర్పించి ఉంది. ఈ సూచనలను ఆర్థికమంత్రిగారు శాఖలు, ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించగలవన్నారు.

నిక్సన్ 'అష్టసూత్ర ప్రణాళిక' పాతపాటే
ఉత్తరవియత్నాం ప్రతినిధి శ్రీ తుయ్ వ్యాఖ్య

పారిస్, మే 16: ఇరు వర్గాలు వియత్నాంలో నుంచి తమ తమ సైన్యాలను వెనక్కు రప్పించుకోవాలనే తమ మతాను ఏదో విధంగా నెరవేర్చుకోవాలనే ఎత్తుగడల తప్ప అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్ చేసిన ప్రతిపాదనలలో వేరేమీ లేదని ఉత్తర వియత్నాం ప్రతినిధి నేడిక్కడి వ్యాఖ్యానించారు.

హనోయ్ ప్రధాన ప్రతినిధి శ్రీ క్యువాన్ తుయ్ శ్రీ నిక్సన్ అష్టసూత్ర ప్రణాళికపై నేడిక్కడ తొలిసారిగా వ్యాఖ్యానిస్తూ, "తమపై కేవలం ఆక్రమణగా కొట్టివేయబడిన పరస్పర సైన్యాల ఉపసంహరణ ప్రతిపాదనే శ్రీ నిక్సన్ పదే పదే ప్రతిపాదించుతున్నారని అన్నారు.

అదేవిధంగా శ్రీ నిక్సన్ దక్షిణ వియత్నామీ ప్రజలకు స్వేచ్ఛయులేనిచ్చిన ఎన్నికలకు అవకాశం ఇవ్వబడుతుంది అన్నారనీ, కాని అది శ్రీ నిక్సన్ ఎన్నికల చేసిన ఎన్నికల పద్ధతి అవుతుందిగానీ ప్రజలు వాంఛించేది కాదని కూడా శ్రీ క్యువాన్‌తుయ్ ఆరోపించారు.

"అమెరికా వియత్నాంలో దురాక్రమణ యుద్ధాన్ని కొనసాగిస్తున్నదనీ, యుద్ధతీవ్రతను యింకా పెంచేస్తున్నదనీ కూడా" అని శ్రీ తుయ్ ప్రకటించారు.

ఉత్తర వియత్నాం ప్రతినిధి తమ దేశపు ప్రతిపాదనలను, షరతులను తిరిగి పొక్కి చెప్పుతూ, అమెరికా మన్నుగల విదేశీ సైన్యాలు వియత్నాంనుంచి తొలగిపోవడం బదులు అన్నారు. వియత్‌కాంగ్‌ల పక్షమాత్ర ప్రణాళిక ప్రతిపదికగా ప్రత్యర్థి పక్షాలు చర్చలకు ఆయత్తం కావాలనికూడా ఆయన పునరుద్ఘాటించారు.

వియత్‌కాంగ్ ప్రతినిధి నాయకులు శ్రీ ట్రాన్ బుకిమ్ వ్యాఖ్యానిస్తూ, శ్రీ నిక్సన్ ప్రభుత్వానికి వియత్నాంలో 'శాంతి' స్థాపన అక్కరలేదనీ, కేవలం తన "కార్తవ్యపు విధానాన్ని" విస్తరించి చేసుకోవడమే అమెరికా లక్ష్యమనీ అన్నారు.

చేరతుగా అమెరికా తన సైన్యాలన్నింటినీ ఉపసంహరించుకోవాలి అని శ్రీ కిమ్ అన్నారు. వియత్‌కాంగ్‌ల వుద్దేశంలో వియత్నాంలోగల విదేశీ సైన్యాలు అనగా అమెరికా సైన్యాలు, అమెరికా మిత్రదేశాల సైన్యాలు అని మాత్రమే.

దక్షిణ వియత్నాంకు స్వయం నిర్ణయం హక్కును ఇస్తామని అన్న అధ్యక్షుడు నిక్సన్, అక్కడి వున్న ప్రస్తుత ప్రభుత్వాన్ని కొనసాగించాలన్న తమ వుద్దేశాన్ని కాని, సైగాన్ సైన్యాలను పటిష్టపరచడం చేయడం కొనసాగించాలని అన్న వుద్దేశాన్ని కాని యింకా మాత్రం దాచిపెట్టి వుంచలేదని వియత్‌కాంగ్ ప్రతినిధి వ్యాఖ్యానించారు.

అమెరికన్ రాయబారి కాబట్ లాడ్జి అధ్యక్షులు నిక్సన్ చేసిన ప్రతిపాదనల పథకం కమ్యూనిస్టులు చెప్పుతున్న చర్చల కార్యక్రమాలను యిముడ్చుకోగలదని పేర్కొన్నారు.

దక్షిణ వియత్నాంనుంచి దక్షిణ వియత్నాంలకు అన్ని సైన్యాలు ఉపసంహరింపబడాలి అని మాత్రమే కోరుతున్నామని సైనిక సమస్యలతోపాటు రాజకీయ సమస్యలను కూడా చర్చించాల్సిన్నదని తాము గుర్తించామని" శ్రీ కాబట్‌లాడ్జి అన్నారు.

రాష్ట్రపతి పదవి
జైప్రకాశ్ వైముఖ్యం

న్యూఢిల్లీ, మే 16: రాష్ట్రపతి పదవికి అభ్యర్థిగా నిలబడడానికి సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ యిచ్చిగింపలేదని ప్రజాసోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్‌భాసిన్ చేసిన ప్రకటన సమర్థించి తెలుస్తున్నది.

సమాజ పునర్నిర్మాణానికి గ్రామదాన కార్యక్రమం ముఖ్యమని శ్రీ జయప్రకాశ్ పేర్కొన్నారని, దానిని వారు విడనాడలేమన్నారని శ్రీ భాసిన్ వెల్లడించారు.

ఉన్నతపదవిలో వుంటే స్వేచ్ఛగా పనిచేసే దెబ్బతింటుందని శ్రీ నారాయణ్ భావించారన్నారు.

—:o:—

వనస్పతి ధరలపై కంట్రోలు

న్యూఢిల్లీ, మే 16: వనస్పతి ధరలపై కంట్రోలును తొలగించాలని ప్రభుత్వం సంకల్పించ లేదని ఆహార వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ.పి. షిండే నేడు రాజ్యసభలో శ్రీ ఎం.కె. మహతా ప్రశ్నకు జవాబుగా తెలియజేశారు.

సబ్బవరంలో భూస్వామి హత్య
కమ్యూనిస్టుల ఘాతుకం

విశాఖపట్నం, మే 16: అనకాపల్లి తాలూకాలోని సబ్బవరం పోలీసు పరిమితులలో పూసపాటి అప్పల నరసింహరాజు అనే ఒక భూస్వామి ఈ నెల్లాళ్ళు రూమున హత్య గావింపబడ్డారు.

సుమారు 15 మంది వ్యక్తులు టపాకాయలతో శ్రీ అప్పల నరసింహరాజు పూరింటికి వెళ్ళి, పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు వచ్చారని ప్రకటించారు. ఆ మాట విని శ్రీ అప్పల నరసింహరాజు ఇంటిలోనుంచి బయటకు రాగా, దుండగులు ఆయనపై టపాకాయలు విసిరారు. ఆ తరువాత కొట్టి చంపారు.

అనంతరం వారిలో ఒకరు ఇంట్లో ప్రవేశించి, తాను కమ

లోక్‌సభలో అర్ధగంట వ్యవధి

న్యూఢిల్లీ, మే 16: సభ్యులు అరవడానికి ఏ సమస్యనైనా సరే ప్రస్తావించడానికి వీలు లోక్‌సభలో సభాపతి శ్రీ సంజీవరెడ్డి అరగంట కాలం కేటాయించారు.

ఢిల్లీ ముని సిపల్ కార్పొరేషన్‌కు బస్తీ జలాన్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన ఉప ఎన్నికపై శ్రీ శశిభూషణ్ లేవనెత్తిన సమస్యపై చర్చ జరిగిన సందర్భంలో సభ్యులు పెద్దగా కేకలు వేయడంతో గందరగోళం ఏర్పడింది. ఈ గందరగోళ స్థితిని అదుపు చేయడం కష్టమైనప్పుడు సభాపతి పై విధంగా ప్రకటించారు.

దేశీయ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ వి. సి. శుక్లా చెప్పిన సమాధానాలు ఢిల్లీ కాంగ్రెసువారికి అనుకూలంగా ఉన్నవని జన సంఘం సభ్యులు అన్నారు.

గందరగోళం తీవ్రమైన స్థితిలో సభాపతి, జన సంఘం సభ్యులను ఉద్దేశించి ఇలా అన్నారు.

కేకలు వేసేది మీ లొక్కరే కాదు. ఈ లోపు సమాధానం ముగిసే వరకు కేకలు వేయడానికి అరగంట కాలం నే నిస్తున్నాను. ఎందుకంటే ఇదే చివరి రోజు కాబట్టి. ఇక మీ యిష్టం.

హింసాప్రేరకమైన చెన్నారెడ్డి ప్రకటన

ఇద్దరు ఆంధ్ర శాసన సభ్యుల ఖండన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 16 : తెలంగాణా సమస్యను శీఘ్రంగా పరిష్కరించటం జరగక పోయిన పక్షంలో పరిపాలనను స్తంభింపజేయ గలమని డాక్టర్ మంత్రి చెన్నారెడ్డి చేసిన ప్రకటనను నేడు ఆంధ్రప్రాంతానికి చెందిన ఇద్దరు శాసనసభ్యులు తీవ్రంగా ఖండించారు.

బాధ్యతగల కాంగ్రెసు నాయకుడు అయి వుండి శ్రీ చెన్నారెడ్డి అరీతిగా మాట్లాడటం, రాష్ట్రంలో దవర్జన్యాన్ని ప్రేరేపించడంపట్ల శ్రీయుతులు ప్రగడకోటయ్య, శ్రీకె. శ్రీరంగయ్యట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు.

శ్రీ శ్రీరంగయ్యట్టి ఒక పత్రికా ప్రకటనలో ఇలా అన్నారు :

మాజీ కేంద్రమంత్రి అయిన డాక్టర్ చెన్నారెడ్డి రాష్ట్రంలో పరిపాలనను స్తంభింపజేయగలమని దేశంలో నక్సలైటు విప్లవాన్ని నడిపించగ మనీ బాహాటంగా తమ ఉద్దేశ్యాలను స్పష్టం చేసినట్లు పత్రికల్లో చూడటం దిగ్భ్రాంతి కల్గించింది కాంగ్రెసువాదులెవరూ ఇట్టిదోరణిని సహించలేరు. మాజీ మంత్రి అయివుండి ఆయన ఇప్పుడు తమ అనలు స్వరూపాన్ని బయట పెట్టారు.

తెలంగాణా ఆందోళనను కొందరు అసంతృప్తి చెందిన రాజకీయవాదుల ఒత్తిడిచే వెడిపోయిన రాజకీయవాదుల ప్రబోధంతో మొదట విద్యార్థులు ప్రారంభించారు. తెలంగాణా ఉద్యోగులు రక్షణలు కావాలని యీ ఆందోళన ఆరంభం అయినది. బాధ్యతవహించవలసిన నాయకులు తమ విధులను విస్మరించే యీ రోజులలో, ఆందోళన ప్రారంభింపజేసిన వారి ఆదుపులోనుంచి తప్పిపోయి విషమరూపం దాల్చింది.

"సుప్రీంకోర్టు తీర్పుపలితంగా పదవీభ్రష్టత చెందినమీదట డాక్టర్ చెన్నారెడ్డి తెలంగాణాకు అన్యాయాల గురించి పరిపాలనలో లోపాల గురించి రాష్ట్రాన్ని విభజించాలని మాట్లాడటానికి పూనుకోవటం చాల అసహ్యకరంగా వున్నది. పదవిలో వుండగా ఇలా మాట్లాడి వుంటే వారి ప్రతిష్ట ఇనుమడించి వుండేది. తెలంగాణా ప్రాంతీయసంఘం మాజీ అధ్యక్షులంతా తాము పదవులలో వుండగా మాట్లాడకుండా ఊరుకొని, ఇప్పుడు అన్యాయాలు జరిగాయని ఆందోళన నిర్వహిస్తున్నారు, ఈ నాయకులంతా అనవసరమైన విద్వేషాలను రెచ్చగొట్టి, ఉభయప్రాంతాల ప్రజలకు సామరస్యం చెడగొడుతున్నారు. నిజంగా వారు మార్వాడీలు, గుజరాతీలవంటి ఆంధ్రేతరులను ఎలా సహిస్తున్నారో ఆశ్చర్యంగా వున్నది.

"శ్రీ చెన్నారెడ్డి శ్రీమతి సదాలక్ష్మి, రాష్ట్రంలో ఐదేళ్ళు మంత్రులుగా వుండి అప్పుడు ఒక్కమాట తెలంగాణాకు అన్యాయాల గురించి మాట్లాడి ఎరుగరు. ప్రస్తుత ఉద్యమం నాయకత్వంకై వ్యక్తిగతం అయిన దాడితప్ప వేరేమీకాదు. తెలంగాణా విడిగా వుంటే స్వయం పోషకం కాజాలదు. సమైక్య ఆంధ్రప్రదేశ్ వుంటేనే తెలంగాణాకు ప్రయోజనం,

"ఫార్ములా సంఘం ఏర్పాటు సక్రమం కాదని అనటానికి డాక్టర్ చెన్నారెడ్డికి ప్రసక్తి లేదు. ఇతరుల అభిప్రాయాలు వారికి నచ్చకపోతే, వారి అభిప్రాయాలు కూడా ఇతరులకు అంగీకారంకావని తెలుసుకోవాలి. ప్రధాన మంత్రి నియమించిన కమిటీ ముందు వారి వాదనలు తెలపటమే వారు చేయదగునవి కాని అస్పష్టమైన, స్వార్థపూరిత పాదాలు చేపడియటంకాదు. ప్రగడ కోటయ్య విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోను, కేంద్రంలోను మంత్రి పదవి నిర్వహించి బాధ్యతతో వ్యవహరించవలసిన డాక్టర్ చెన్నారెడ్డి వంటి కాంగ్రెసు నాయకుడు రాష్ట్రంలో అశాంతిని దవర్జన్యాన్ని ప్రేరేపించే బెదిరింపుదోరణిని సహించటం యుక్తంకాదు— అన్నారు. ఇట్టిదోరణి రాష్ట్రంలోని రెండు ప్రాంతాలవారికి కూడా నష్టదాయకం.

ప్రత్యేక తెలంగాణా లక్ష్యాన్ని సాధించటానికి డాక్టర్ చెన్నారెడ్డి శాంతియుత పద్ధతులను అనుసరించాలని శ్రీ కోటయ్య విజ్ఞప్తి చేస్తూ, అలాగే ప్రత్యేక రాష్ట్రం తెలంగాణా ప్రజల ప్రయోజనాదృష్ట్యా కూడా వాంఛనీయం కాదని అన్నారు.

శాసనసభ్యులపై ఘెరావో

తెలంగాణా ప్రజలకు కొండాలక్ష్మణ్ విజ్ఞప్తి

రాష్ట్ర అధికారులపై చెన్నారెడ్డి విమర్శ

హైదరాబాద్, మే 16: శాసన సభ్యులను వారివారి ప్రాంతాలలో ఘెరావోచేసి, ప్రత్యేక తెలంగాణాకోసం జరిగే ఆందోళనలోనికి వారిని తీసుకొని రావలసిందని తెలంగాణా ప్రజలకు రాష్ట్రమాజీ మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ విజ్ఞప్తి చేశారు.

నిజామాబాద్‌లో మొన్న జరిగిన ఒక సభలో శ్రీ లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు నాందిగా ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టాలని కూడా కోరారు.

మాజీ కేంద్రమంత్రి డాక్టర్ ఎం.చెన్నారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని వివిధ కేంద్ర ఏజన్సీలద్వారా అందిన సమాచారాన్ని బట్టి రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితిని పూర్తిగా మదింపు చేయవలసిందని ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి పదవి వివాదాన్నిబట్టి వ్యవహరించవద్దని కూడా ప్రధానిని ఆయన కోరారు.

జ్వంపు చర్యలకు ఆంధ్రఉద్యోగులు దిగుతున్నారని పరిలో కొందరు ఐ.పి.ఎస్ ఉద్యోగులు కూడా ఉన్నారని శ్రీ చెన్నారెడ్డి ఆలోచిస్తూ భావిలో ఏర్పడే ప్రత్యేక తెలంగాణా ప్రభుత్వానికి యీ ఉద్యోగులు సహకారం చెప్పవలసి ఉన్నదన్నారు.

ప్రాంతీయ సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ కె. అచ్యుతరెడ్డి మాట్లాడుతూ యీ నెల 21 నుంచి తెలంగాణా ఉద్యమం రెండవ దశ ప్రారంభంకాగలదని ప్రకటించారు. అయితే దీని స్వరూపాన్ని ఆయన వివరించ లేదు.

మంత్రివర్గ విస్తరణకు ముఖ్యమంత్రి ప్రయత్నాన్ని ప్రత్యేక తెలంగాణా నాయకులు అందరూ తీవ్రంగా విమర్శించారు.

—:o:—

ఎం. పి. ల భత్యంలో పెంపు

(1 వ పేజీ తరువాయి)

పాకర్యాలకు అదనంగా, సభ్యులు తమ వెళ్లవలసిన ప్రాంతానికి ఫస్ట్‌క్లాస్ రైల్వే టికెట్కి, విమాన టికెట్కి గల తేడాను చెల్లించే పక్షంలో దేశంలో ఎక్కడికైనా విమానాలలో ప్రయాణం చేయవచ్చు.

దీనిని అమలు చేయడానికి 1954, పార్లమెంటు సభ్యుల జీతాలు, అలవెన్సులచట్టాన్ని సవరించవలసి ఉంది. ఈ మేరకు ఒక బిల్లును తయారు చేశారు, దీనిని పార్లమెంటులో ప్రవేశపెడ్తారు.

పార్లమెంటు సభ్యులకు దేశీయమారకద్రవ్యం పరిమితిని ఆరువేల రూపాయలనుంచి తొమ్మిదివేల రూపాయలకు పెంచారు.

పార్లమెంటులో రాజధానిపట్టణాలు విభాగాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను అంగీకరించి అమలు చేశారు.

పార్లమెంటు సభ్యుడు మరణిస్తే ఆయన భౌతికకాయాన్ని సాధారణ వాణిజ్య విమానాలలో ప్రభుత్వ ఖర్చుతో ప్రస్తుతం పంపుతున్నారు. అయితే యీభౌతికకాయాన్ని యీ విమానాల ద్వారా గాక, చార్టర్డ్ విమానం ద్వారా పంపితే, యీ ఖర్చులో గల తేడాను సభ్యుని బంధువులు భరించాలి.

ఈ ఏర్పాట్లకు తోడుగా రైలులో గాని, కారులోగాని, అవసరమైతే సముద్రంపై గాని ప్రభుత్వ ఖర్చుపై సాధారణ వాణిజ్య రేట్లకు యీ భౌతికకాయాన్ని పంపాలని నిశ్చయించారు.

ప్రత్యేక విమానంలో పంపితే, ప్రభుత్వం సాధారణ వాణిజ్య రేట్లను మాత్రం చెల్లిస్తుంది. తేడాను సభ్యుని బంధువులు చెల్లించాలి.

మలేసియాలో కొత్త ప్రభుత్వం

జాతీయ భద్రతా మండలిచే ఏర్పాటు: 4వ రోజు కూడా కొట్లాటలు: వార్తలపై సెన్సార్

కౌలాలంపూర్, మే 16

మలేసియాలో నిన్న కొత్తగా ఏర్పాటు చేయబడిన జాతీయ భద్రతాచర్యల మండలి నేడు ప్రభుత్వాధికారాన్ని హస్తగతం చేసుకున్నది. కొత్త మంత్రివర్గం సభ్యుల పేర్లను త్వరలో ప్రకటిస్తారు. ఈ మంత్రివర్గంలో అంతా మలేజాతీయులే వుంటారు.

భద్రతాకార్యల మండలి డైరెక్టరుగావున్న ఉపప్రధాని టున్ అబ్దుల్ రజాక్ కొత్త ప్రభుత్వం నిర్వహణాధికారిగా వుంటారు.

ప్రభుత్వం తీసుకున్న అసాధారణాధికారాల ప్రకారం భద్రతా చర్యల మండలి అధికారాలు వికిలోబడితేతప్ప ఏర్పాటైన శాసనసభగానినమావేశం జరుపడానికి వీలులేదు.

గత శనివారం జరిగిన ఎన్నికలలో ప్రతిపక్షాలు బాగా పుంజుకున్నాయి. ప్రభుత్వ పార్టీ గట్టిదెబ్బలు తిన్నది.

ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ వారు మాత్రం ప్రధానిగానే వుంటారని, మంత్రివర్గం కూడా జాతీయ భద్రతా చర్యల మండలికి సలహాలిచ్చే సంస్థగా మాత్రమే వుంటుందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

జాతీయ భద్రతా చర్యల మండలిని ఏర్పాటు చేసినట్లు దేశీయ వ్యవహారాల ఉప మంత్రి హమ్‌జాబిన్ అబ్బాసవారా పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

ప్రకటించ నున్న కొత్తమంత్రివర్గంలో హమ్‌జా సమాచారశాఖామంత్రిగావుండవచ్చునని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియ వచ్చింది.

దేశమంతటా పత్రికల వార్తలపై సెన్సార్ విధించినట్లు ప్రకటించ డానికి శ్రీ హమ్‌జా ఈ పత్రికా గోష్ఠి ఏర్పాటు చేశారు.

సెన్సార్ నిబంధనలు విదేశీ విలేకరులకు కూడా వర్తిస్తాయని ఆయన స్పష్టం చేశారు.

విదేశీ విలేకరులు రాయు ఏంచే వార్తలు గల కాపీని ముందుగా ప్రభుత్వానికి అందజేయాలి. అంటే ఈ నిబంధన నిర్బంధమైనదిగా వుండవచ్చునని కూడా ఆయన తెలిపారు.

ఇప్పటి మలేసియాలోని 11 రాష్ట్రాలలోను ఎమిడిటిలో కర్ఫ్యూ అమలులో వున్నది.

కర్ఫ్యూ పరితంగా ఆహారపదార్థాలు లభించక ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు.

మలేసియా రాజధాని కౌలాలంపూర్‌గల సెలాంగర్ రాష్ట్రంలో ఇంతవరకు కర్ఫ్యూను సడలించలేదు.

నగరమంతటా పైన్యంగస్తీ చర్యలు కట్టుదిట్టంగా కొనసాగిస్తున్నది. పరిస్థితి ఉద్రిక్తంగా వున్నది.

నిన్న రాత్రి కూడా కొట్లాటలు జరిగాయి. నేటి ఉదయంకూడా చెదురుమదురుగా సంఘర్షణలు జరిగినట్లు, నిన్న రాత్రి లాఠీలతో పెక్కుచోట్ల గృహపోలీసులు సంచరించారు. కాలిపర్యాలు కురవడంవల్ల మరే సంఘటనలు జరుగలేదు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గంలో మతాలు లేవు

ప్రధాని ప్రకటన : ఎన్నికల్లో ఒక ప్రత్యేక వర్గం గెలిచిందన్న వార్త ఖండన

న్యూఢిల్లీ, మే 16: కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలోని పదవులకు నిన్న జరిగిన ఎన్నికలలో ఒక ప్రత్యేక వర్గానికి చెందిన వారు గెలుపొందినట్లు వచ్చిన వార్తలను ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఖండించారు.

కొత్తగా ఎన్నికయిన పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం జరిపిన సమావేశంలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ "నేను సెక్యులర్ వాదిని. ఎన్నికలు మంచి కావాలని దూరంగా వుండడానికి నేను నా పరుకు ఈధా ప్రయత్నించాలని అన్నారు.

"కార్యవర్గంలో మతాలు లేవు, కత్తులు లేవు" అని ఆమె చెప్పారు.

కార్యవర్గంలోని అందరు సభ్యులకు సంపూర్తి మద్దతు సహకారం వుండగలదని ఆమె హామీ యిచ్చారు.

కార్యవర్గానికి జరిగే ప్రతి ఎన్నికను గురించి తప్పుగా అర్థంచేసుకుని, తప్పువార్తలను ప్రచురించే ధోరణిని ప్రధాని గర్హించారు.

కొత్త కార్యవర్గం సభ్యులు పార్టీని గురించి మంచిగా చెప్పగలరని, కార్యవర్గ పరిశీలకులు లాగల సంఖ్యసమస్య విషయంలో అవలంబించే వైఖరిలోను, ఆలోచనాధోరణిలోను ఐక్యతా వాతావరణాన్ని సృష్టించడానికి తోడ్పడగలరని తాను ఆశిస్తున్నాని ఆమె అన్నారు.

కార్యవర్గం తీసుకున్న నిర్ణయాలు అధికార పత్రికలకు విడుదల అయ్యేటట్లు సభ్యులు చూడాలని ఆమె శ్రీ మొరార్జీదేశాయ్ తెలిపారు.

విజ్ఞప్తి చేశారు. అధికార యుతమైన ప్రకటన కాకుండా యితరత్రా అందజేసే సమాచారంవల్ల తరచూతప్పుగా చిత్రించబడిన విషయాలు ప్రచురితమవుతున్నాయన్నారు.

పార్లమెంటులో పార్టీ వ్యవహారం గురించి ప్రధాని ప్రస్తావిస్తూ, చర్చలను సక్రమంగా నిర్వహించడంవల్ల, పత్రాలను సక్రమంగా ఎన్నుచేయడం వల్ల పార్టీస్వరూపాన్ని మంచి స్థితిలో ప్రతిబింబింపజేయడానికి సభ్యులు మనస్సులలో వుండేలపోలాను తొలగించడానికి వీలవుతుందని సూచించారు.

శ్రీ బి. శంకరానంద్ మాట్లాడుతూ రామచర్చనీయాంశం గురించి క్షుణ్ణంగా పరిశీలన జరిపి చర్చకు సిద్ధమయినప్పటికీ పార్లమెంటరీ చర్చలలో పాల్గొనడానికి తమను ఎన్నిక చేయడం లేదంటూ సభ్యుల నుంచి వస్తున్న ఫిర్యాదులను పార్టీ నాయకులు శ్రద్ధగా పరిశీలించాలని కోరారు.

పార్లమెంటులో గందరగోళాన్ని సృష్టించడంలోను, కేకలు వేయడంలోను ప్రతిపక్షాలలో చేతలు కలపవద్దని సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

గత కార్యవర్గం తయారుచేసిన రాజ్యాంగ సవరణ సంఘం నివేదికను పదులు ఉప సంఘం నివేదికను తొందరలో పరిశీలించవలసిందిగా శ్రీ సురేశ్‌దేశాయ్ కార్యవర్గాన్ని కోరారు.

ఉప సంఘం నివేదికను గురించి కార్యవర్గం చర్చించేందు దానిని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ తెలిపారు.

దేశోద్ధారక స్మారక భవనం

చిత్రనిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి విరాళం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 16 : దేశోద్ధారక శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారి స్మారక చిహ్నంగా ఆంధ్రప్రదేశ్ పత్రికా రచయితల సంఘం నిర్మించడానికి నిర్మయించిన భవన నిర్మాణార్థం ప్రముఖ తెలుగు చిత్ర నిర్మాత, రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్ అధినేత శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి నేడిక్కడ రు. 1116 ల విరాళం ప్రకటించారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో నేటి సాయంత్రం జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశములో శ్రీ కృష్ణమూర్తి ఈ ప్రకటన చేశారు.

—:o:—

న్యూఢిల్లీ, మే 16 : పార్లమెంటు భవనం తెలుగు సిబ్బంది కు వ్యతిరేకంగా జరిగిన సదస్సులో సస్పెండ్ అయిన 133మంది విద్యార్థులు విద్యార్థులు నేడు టిపార్లమెంట్ స్ట్రీట్‌లో నిరసిస్తూ నిరాహారదీక్ష ప్రారంభించారు.

(1 వ కాలం తరువాయి)

పిన్న సాంకేతికమైన దృష్టితో మాదిరి ప్రత్యేకంగా తెలంగాణకు లాభం కలిగే విధంగా సమస్యను పరిష్కరించాలి.

1969 బడ్జెట్‌పై శాసన సమ్మతి పొందటం జేసుకుంటు.

శ్రీ కుమార్‌లలిత్ నివేదికలోను కొన్ని పొటున్నాయి. ఆంధ్ర రెవిన్యూలోపం భర్తీకి పని వుండిన బహిరంగ మార్కెటు బంగారాలు ప్రభుత్వ బ్యాంకు డ్రాఫ్ట్‌లు పీటున్నిటిలో కూడా తెలంగాణకు వాటా వుండాలి. ఈ విషయం శ్రీ లలిత్ నివేదికలో లోపించింది. ఈ లోపం సరిదిద్దబడాలి.

అందుకని ఈ అన్నిరాగాలచేత, బడ్జెటాలపై వ్యాఖ్యానాలు ఉదారంగా ఉండాలనీ, తెలంగాణా వారికి ప్రయోజనకరంగా పంపుపథకాలు చేయాలని తాము విజ్ఞప్తి చేస్తున్నామని శ్రీ ప్రభాకరరావు పేర్కొన్నారు.

తెలంగాణా మిగులు నిధుల నిర్ణయంలో ఉదార వైఖరి

భార్గవసంఘం నికి శ్రీకోన ప్రభాకరరావు విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 16 : వివిధ పక్షాలు వ్యక్తపరిచే అభిప్రాయాలను, వాదాలను ఉదారంగా పరిశీలించి మిగులు నిధుల వ్యవహారాన్ని తెలంగాణా ప్రాంతం వారికి లాభదాయకంగా నిర్ణయించవలసిందిగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన శాసన సభ్యుడు శ్రీ కోన ప్రభాకరరావు భార్గవ సంఘానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ ప్రభాకరరావు మిగులు భార్గవ సంఘానికి ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

మిగులు నిధుల విషయం ప్రభుత్వానికీ ప్రాంతీయ సంఘానికి మాత్రమే సంబంధించింది. కాబట్టి మూడవ పక్షం దీనికీ దానితో నిమిత్తంలేదు అని శ్రీ ప్రభాకరరావు ఆ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

ఈ విజ్ఞప్తి పత్రం ప్రతులను తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షులు శ్రీ జె. చొక్కారావు నేడు విలేకరుల గోష్ఠిలో పత్రికలకు విడుదల చేశారు.

విజ్ఞప్తిలో శ్రీ ప్రభాకరరావు ఈ క్రింది విధంగా పేర్కొన్నారు.

జటిలమైన ఈ మిగులు నిధుల సమస్యపై నిర్ణయానికి రావటంలో, భార్గవ సంఘం వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటుకు దారితీసిన పరిస్థితులను పరిగణనలో తీసుకోవాలి పాత హైదరాబాద్ రాష్ట్రంలో 9 జిల్లాలు, విశాల రాష్ట్రం ఏర్పడుటకు ఆంధ్రరాష్ట్రంతో విలీనం అవాలనే ప్రశ్న వచ్చినప్పుడు, తెలంగాణా ప్రజలు రెండు విషయాల గురించి సందేహాలను వెలిబుచ్చారు.

1. తెలంగాణా ఆర్థిక పరిస్థితి పటిష్టంగా వుండటం ఆంధ్రరాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా వుండటంతో ఆంధ్రతో కలిస్తే తెలంగాణా ప్రజలు తమకు నష్టం కలుగుతుందని భావించారు. 2. ఆంధ్ర ప్రాంతంవారు తెలంగాణా వారికంటే అభివృద్ధి చెందినవారు అందుకని, తెలంగాణా వారికి అన్యాయం జరుగవచ్చునని వారు అనుకున్నారు.

ఉభయ ప్రాంతాల నాయకులు రాష్ట్ర విలీనానికి అంగీకరించినప్పటికీ, తెలంగాణా నాయకులు కొన్ని షరతులు చెప్పడం ఆంధ్ర ప్రాంత నాయకులు వాటికి ఒప్పుకోవడం జరిగింది. ఆ విధంగా 1956 ఒప్పందం ఏర్పడిఉంది. తెలంగాణ ప్రాంతాన్ని వెనుకబడినదిగా అంగీకరించటం లో, ఆంధ్ర ప్రాంత నాయకులు, తెలంగాణా అభివృద్ధి మాత్రమే కాక, ఆంధ్ర ప్రాంత నిధులను కూడా తెలంగాణా అభివృద్ధికి వినియోగించుటకు వాగ్దానం చేశారు.

1956 ఒప్పందంలోని ప్రధాన సూత్రాలను ఆచరణలో పెట్టడంలో కొన్ని ఇబ్బందులు తలెత్తగా, 1959 లో ప్రభుత్వానికీ ప్రాంతీయ సంఘానికీ మధ్య జరిగిన ఒడంబడికలో వాటిని స్పష్టీకరించుకొనటం జరిగింది.

రెవిన్యూ మిగుళ్ళు నమోదు చేయవలసిన సమస్య రాగా అఖిలపక్ష ఒప్పందం 1969 ఫిబ్రవరిలో కొన్ని మార్గదర్శక సూత్రాలను నిర్దేశించింది.

అప్పటికి ఆచరణలో శ్రీ కుమార్ లలిత్‌కు కొన్ని సందేహాలు కలుగటం వారికి ప్రవేశపెట్టిన వివిధ లేఖలలో ప్రభుత్వం ఆ సందేహాలను నివారించడం జరిగింది. ఇదంతా ఎందుకు చెప్పడమంటే, అనధికారులు తమలో తాము కొన్ని వివాదాలను పరిష్కరించ బూనుకొంటే సూత్రాలలో కొన్ని సూత్రాలపై సవేగాని, అన్ని సందర్భాలకు తగినట్లుగా వారు పరిష్కరించ లేదు, అనేది ముఖ్యంగా గుర్తించాలని తెల్పటం ముఖ్య ఉద్దేశ్యం.

శ్రీ కుమార్ లలిత్ కు, ప్రభుత్వ ఆర్థిక శాఖకు జరిగిన చర్చల ప్రత్యుత్తరాలలో కూడా సందేహాలు, స్పష్టీకరణలు, తిరిగి సందేహాలు, పునః స్పష్టీకరణలు ఇలా అంతు లేకుండా ఎన్ని సందేహాలకైనా వరుసగా అవకాశం వుంటుందనేది స్పష్టపడింది. అందుచే 1956 ఒప్పందం ఉద్దేశ్యం, 1969 అఖిలపక్షం ఒప్పందం ఉద్దేశ్యం తెలంగాణా ప్రాంతం వారికి ప్రయోజనం చేకూర్చుటకు అయినట యితే, సందేహం వచ్చినప్పుడు వ్యాఖ్యానించటం కూడా తెలంగాణాకు లాభదాయకమైన విధంగానే వుండాలని, అందుకని భార్గవ సంఘం కేవలం న్యాయ విషయక (మిగతా వ కాలంలో)



నేడే — తేది 17 మే 1969 న

14 వ బ్రాంచిని సింహాచలం (విశాఖపట్నం జిల్లా) శ్రీ పి. వి. జి. రాజు, విజయనగరం మహారాజాగారు ఈ బ్రాంచిని ప్రారంభించుచున్నారు.

12వ బ్రాంచిని రపిలేశ్వరపురం (తూ. గో. జిల్లా) శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు ఈ బ్రాంచిని ప్రారంభించుచున్నారు.

ధవళేశ్వరం మరియు అనపర్తి (తూర్పు గోదావరి జిల్లా) బ్రాంచీలు 1969 మే 19వ తేదీన ప్రారంభమగును.

మండపేట (పశ్చిమ గోదావరి జిల్లా) మరియు రావులపాలెం (తూర్పు గోదావరి జిల్లా) బ్రాంచీలు 1969 మే 26 వ తేదీన ప్రారంభమగును

ఇటీవల ప్రారంభించబడిన బ్రాంచీలు : తాళ్ళపూడి (ప.గో.జిల్లా) కొవ్వలి (ప.గో.జిల్లా) రామచంద్రాపురం పేట ఏలూరులో రెండవ బ్రాంచి, బాలాజీనగర్ తిరుపతిలో రెండవ బ్రాంచి, త్వరలో ప్రారంభింపబడు బ్రాంచీలు : అవంటు (ప.గో.జి.) అమరావతి మరియు పొన్నూరు (గుంటూరు జిల్లా)

ది ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్‌లోని అతిపెద్ద బ్రాంచీలుగల బ్యాంకు)
కేంద్ర కార్యాలయము: సుల్తాన్ బజారు, హైదరాబాద్

కె. గోపాలరావు చేర్మను
యం. వి. సుబ్బారావు జెనరల్ మేనేజరు

FDSAB1156TB



క్రొత్తది కడు శక్తివంతమైనది!



TELEFUNKEN

బహార్

రెండు బ్యాండుల ట్రాన్సిస్టరు— జర్మన్ సాంకేతిక పరిజ్ఞానంతో విలసిల్లినది

రు. 175/- మాత్రమే

ఎక్స్‌ట్రా వస్తువులతో సహా (స్థానిక పన్నులు అదనం)

బహుకాలము పరిశోధనా నంతరం, రూపొందింపబడింది బహార్. అధికారిక పరిశోధనా ఫలితంగా విశిష్టత చేకూర్చబడింది—అధిక శక్తివంతం చేయబడింది. బయటి రూపం ఎంత బాగా ఉంటుందో, అంతర్నిర్మాణంకూడా అంత బాగా ఉండాలనేదే మీయందరి నిజమైన అభీష్టమని పరిశోధనా ఫలితంగా విశదమైంది.

మంచిది! ఇదిగో ఉత్తమమైన బహార్! వివిధమైన వర్గ సమ్మేళనాలలో లభించే రెండు బ్యాండుల ట్రాన్సిస్టరు సెట్టు. రు. 175/-లకే లభిస్తుంది. అందుకోండి మీ బహార్. మీకొరకే ప్రత్యేకంగా తయారుచేయబడిన ట్రాన్సిస్టరు. ఇంతకుమించిన ఉత్తమ శబ్దం వినగల్గుట బహుదుర్లభం.

టెలిఫంకన్ ఇండియా లిమిటెడ్, బి-4, ఎస్.టి.ఎస్.ఇ.-1, న్యూ ఢిల్లీ-3.

గంటల పంచాంగం

శ్రీ సౌమ్యనామ సం జ్యేష్ఠ శు పాడ్యమి 1969 సం. మే 17 శనివారం తిథి: పాడ్యమి: వ. 3.38, కృత్తిక: వ 5.57, వర్జ్యం: రా. 11.37 మొదలు 1.23 వరకు.

1969 సం. మే 18 ఆదివారం ఆది తిథి: పా 5.39, రోహిణి: వ 8.27, వర్జ్యం: వ. 2.41 మొదలు 4.28 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
పరులకు ఉపకారము తన మనంబునకును దా
నొరులకు నవి పేయకునికి
కిరాయులము పరమధర్మ పథములు కెల్లన్
(మహాభారతము)

శ్రీ విశ్వావసు సం. జ్యేష్ఠ శు పాడ్యమి శనివారం

